# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 335 పేజీలు - 6 శుక్రవారం 25 అక్టోబర్ 2024


## రాష్ట్రానికి ఈ రైల్వే లైన్ ఎంతో అవసరం: పవన్ కల్యాణ్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24 :** మొత్తం 57 కిలోమీటర్ల మేర రూ.2,245 కోట్ల వ్యయంతో అమరావతి అనుసంధాన రైల్వే ప్రాజెక్టుకు కేంద్రం పచ్చజెండా ఊపడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రాభివృద్ధి కోణంలోంచి చూస్తే అమరావతి రైల్వే లైన్ ఎంతో అవసరం అని అన్నారు.అమరావతి రైల్వే కనెక్టివిటీ లైన్ కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు.నాలుగేళ్ల సమయం పడుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల మేర బ్రిడ్జి కూడా నిర్మాణం జరుపుకుంటుందని, ఈ కొత్త రైల్వే లైన్ పూర్త యితే అమరావతికి దేశంలోని అన్ని ప్రధాన నగరాలతో కనెక్టివిటీ ఏర్పడుతుందని పవన్ కల్యాణ్ వివరించారు. మచిలీ పట్నం - కృష్ణపట్నం-కాకినాడ పోర్టులను కూడా అనుసం ధానం చేసేలా ఈ ప్రాజెక్టు తీసుకురావడం హర్షణీయమని అన్నారు.



పలు అంశాలపై ప్రతినిధులతో సిఎం చర్చ

“

# ఉద్యోగ సంఘాల జెఎసితో సిఎం భేటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చలు జరిగాయి. సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు కేకే, జేఏసీ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. జెఎసి ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జేఏసీ ప్రతినిధులు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. భేటీ అనంతరం జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు తెలిపారు. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని విషయాలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నాం. ఉద్యోగుల సమస్యలు కూడా నాకు తెలుసు. ఒకటి రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని ప్రకటన చేస్తాం. బదిలీలు, ఉద్యోగుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తాం. వాటితో పాటు మిగతా అన్ని సమస్యలపై చర్చిస్తాం. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తాం అని సీఎం హామీ ఇచ్చినట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని వారు వెల్లడించారు.



- రూ.650 కోట్ల వ్యయంతో ఏర్పాటు
- యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

# వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24 :** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌తో రాష్ట్ర ఎంపీల సమావేశం అనంతరం రైల్ నిలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వే బ్జడెట్‌ను పెంచామన్నారు.దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. మరిన్ని తీసుకొస్తామన్నారు. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి రూ.650 కోట్లు అవస రమని చెప్పారు. ఘట్‌కేసర్ వరకు ప్రస్తుతం ఎంఎం టీఎస్ సర్వీసు ఉందని.. అక్కడి నుంచి యాదాద్రి వరకు విస్తరించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకున్నా ఎంఎంటీఎస్ సర్వీసును పొడిగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎంపీలు సురేష్‌రెడ్డి, కావ్య, డీకే అరుణ, రఘునందన రావు పాల్గొన్నారు. పలు సమస్యలను వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈదుల నాగులపల్లి స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. కొల్లూరు, ఈదుల నాగులపల్లి రైల్వే బ్రిడ్జిని అభివృద్ధి చేయాలన్నారు. జర్నలిస్టులు, దివ్యాంగులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని కోరారు. మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయాలన్నారు.

# ప్రజలు, రైతుల కోసం జైలుకు వెళ్లడానికి సిద్ధమే...

- ఒకటి రెండేల్లు జైలులో ఉండడానిఇ వెనకాడం
- కాంగ్రెస్ చీటింగ్‌పై అందరూ కలసికేసులు పెట్టాలి
- రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి
- ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు



**తొలి అక్షరం/ఆదిలాబాద్,అక్టోబర్ 24 :** ఈ రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈ చార్ సౌ బీస్‌గాని మీద కేసులు పెట్టాలి. రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ తెలిపారు. తప్పకుండా

వివరాలు 2లో

## దీపావళికి 2వేల ప్రత్యేక రైళ్లు

- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



2లో

# సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

- రూ.358 కోట్లు విడుదలకు సింగరేణికి భట్టి ఆదేశం
- గతం కన్నా 50 కోట్లు అదనమని వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24:**

దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌ను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు ఈ బోనస్ అందనుంది. బొగ్గు పరిశ్రమ కోసం జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ తెలిపారు.

## వీఆర్వోలను తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు



2లో

## విద్యార్థులకు చిన్ననాటి నుంచే సంస్కృతి అలవర్చాలి



2లో

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## అంతర్జాతీయ స్మార్ట్ సిటీలను సందర్శించిన తెలంగాణ మంత్రుల బృందం



2లో

## వీఆర్వోలను తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24 :** వీఆర్వో వ్యవస్థ పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది.మళ్లీ వారిని తిగిరి విధుల్లోకి తీసుకు నేందుకు కసరత్తు ప్రారంభించింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డీ మీడియా ప్రతినిధులతో వీఆర్వోల అంశంపై మాట్లాడారు. గత ప్రభు త్వం వీఆర్వో వ్యవస్థను ధ్వంసం చేసిందని,అందుకే వీఆర్వో వ్యవస్థను మళ్లీ ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. మళ్లీ వారిని వీధుల్లోకి తీసుకునేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారులను నియమిస్తామని తెలిపారు.ధరణి పోర్టల్ పేరును కూడా మార్చుతున్నామని కీలక ప్రకటన చేశారు. ధరణి పేరుతో ఇష్టాను సారం దోచుకున్నవారిని తప్పకుండా జైలుకు పంపుతామని కీలక వ్యాఖ్యలు చేశారు.

## అంతర్జాతీయ స్మార్ట్ సిటీలను సందర్శించిన తెలంగాణ మంత్రుల బృందం



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24 :** దక్షిణ కోరియాలోని ఇంచియాన్ నగరం లో భాగమైన చియోంగ్న, సాంగడో, ఏఒంగోంగ్ ,మూడు అంతర్జాతీయ స్మార్ట్ సిటీలను సందర్శించిన తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ అధికారులు.సందర్శించారు.ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం కోసం 2003లో ఇంచియాన్ ఫ్రీ ఎకనామిక్ జోన్ స్థాపించబడింది. ఫైనాన్స్ టూరిజం వ్యాపారం కోసం ఒక ఐటీబీటీ హబ్ ను నాలెడ్జ్ మరియు సర్వీస్ ఇండస్ట్రీని స్థాపించారు. ఇది లాజిస్టిక్స్ మరియు టూరిజం పై దృష్టి సారిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డైరెక్టర్ యుంగ్ జే సన్ తో పాటు సభ్యులు కియాన్, చాగిల్ సాంగ్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా కోటి విరాళం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24 :** ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందుతూనే ఉన్నాయి. తాజాగా బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.కోటి విరాళం అందజేసింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్ కుమార్, డీజీఎం ఎంవీఎస్ సుధాకర్లు ఇందుకు సంబంధించిన చెక్ ను అందజేసారు. దీనికి స్పందిస్తూ..వారికి సిఎం రేవంత్ అభినందనలు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలపై కేబినేట్ సబ్ కమిటీ

**- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24:** ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షుడిగా, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా.. కె.కేశవరావు ప్రత్యేక ఆహ్వానితుడిగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పెండింగ్ డీఏలపై శుక్రవారం సాయంత్రంలోగా నిర్ణయం ప్రకటించనున్నట్లు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా చర్చలు జరిపారు. దీపావళి తర్వాత శాఖల వారీగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై చర్చి స్తుందని సీఎం తెలిపారు. జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు.

# పెట్టుబడులు పెట్టేందుకు జర్మనీలోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి: మంత్రి శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24 :** రాష్ట్రంలో పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీలోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్లాండ్ కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృదం ఆ రాష్ట్ర ఆర్థిక, రవాణా, వ్యవసాయ, వినికల్చర్ మంత్రి డానియేలా ష్మిట్ ఆధ్వర్యంలో గురువారం నాడు సచివాలయంలో శ్రీధర్ బాబుతో బేటీ అయింది.ఈ సమావేశంలో చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కూష్లెర్, హైదరాబాద్ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసాయనాలు, ఫార్మా ఉత్పత్తి, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్‌లు, ప్యాకేజింగ్, పౌల్ట్రీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వాములు అవడం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై చర్చ జరిగింది. సులభతర వాణిజ్య విధానాలు, తక్షణ అనుమతుల జారీలో తెలంగాణా అగ్రగామిగా ఉందని



శ్రీధర్ బాబు ప్రతినిధి బృందానికి తెలిపారు. నూతన ఆవిష్కరణలు, ఆధునిక తయారీ, పరిశోధనలను ప్రోత్సహించే ప్రపంచ స్థాయి వ్యవస్థను నిర్మించడంపై రాష్ట్రం దృష్టి పెట్టిందని ఆయన వెల్లడించారు. రెండు ప్రాంతాల మధ్య సారూప్యతలను గుర్తించడం ద్వారా, పరస్పర ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తే బాగుంటుందని శ్రీధర్ బాబు సూచించారు.లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణా ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోందని ఆయన చెప్పారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నత మౌలిక సదుపాయాలతో పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ లో జరిగే బయో ఏషియా–2025 సదస్సుకు హాజరు కావాలని శ్రీధర్ బాబు కోరారు.రైన్లాండ్, తెలంగాణా రాష్ట్రాలు ఇకపై 'సిస్టర్ స్టేట్' సహకార సంబంధాలు కలిగి ఉండాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. రైన్లాండ్ ను సందర్శించి అక్కడి అభివృద్ధిని పరిశీలించాలని ష్మిట్ బృందం శ్రీధర్ బాబును ఆహ్వానించింది. సమావేశంలో టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ విభాగం సిఇఓ శక్తి నాగప్పన్ లు పాల్గొన్నారు.

# ప్రజలు, రైతుల కోసం జైలుకు వెళ్లడానికి సిద్ధమే...

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకు వెళ్లినం.. కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే.. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు పట్టింది. ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారు. ఏం కష్టమొచ్చింది అని దిగాను. వాళ్లు పోలీసోళ్ల భార్యలు. వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారు. ధర్నా చేస్తున్న మమ్మల్ని రక్తం కారేలా గుంజుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఆడబిడ్డలు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల భార్యలు ధర్నాలు చేసే పరిస్థితి.. వారు కూడా పోలీసోళ్ల చేతిలో దెబ్బలు తినే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. పోలీసులను కోరుతున్నా.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలాంటి కిరాతక పనులు బీఆర్ఎస్ పాలనలో చేయలేదు. మంత్రినో, కంత్రినో ఫోన్ చేస్తే ఆగం కాకండి.. న్యాయం, ధర్మం ప్రకారం నడుచుకోండి. పోలీసులైనా, అధికారులైనా ఎక్స్‌ట్రాలు చేస్తే పేర్లు రాసిపెట్టి మిత్తితో సహా ఇస్తాం. రేవంత్ రెడ్డి రాజు, చక్రవర్తి కాదు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులతోనే కొట్లాడినం.. వీడెంత చిట్టినాయుడు.. గింతంత మనిషి.. వాని చూసి ఆగం కావొద్దు. ఉద్యోగులు పద్ధతి ప్రకారం ఉద్యోగం చేయండి. అతికి పోతే మా టైమ్ వచ్చాక మిత్తితో సహా ఇస్తామని కేటీఆర్ హెచ్చరించారు. దే ఆదిలాబాద్‌లో ఖానాపూర్ చెరువు వద్ద 2 వేల ఇండ్లు కూలగొట్టేందుకు అధికారులు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆ ఇండ్లకు పర్మిషన్లు, పట్టాలు ఇచ్చారు. బాధితుడు బొడిగెం గంగన్న నాలుగు తిట్లు తిట్టిండు. ఇల్లు కూలగొడితే ఎవడన్న ఊకుంటాడా..? ఆయన తిట్టిండని ఆయన మీద కేసు పెట్టారు.. జైల్లో పెడుతారట.. వంద రోజుల్లో అన్ని చేస్తానని తప్పించుకున్న లుచ్చాగాళ్ల మీద కేసులు పెట్టాల్నా.? పేదల మీద కేసులు పెట్టాల్నా..? అల్లం బెల్లం ఇస్తామని అడ్డగోలు మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న లుచ్చాగాళ్లపై చీటింగ్ కేసులు పెట్టాలి. రైతుల మీద కేసులు పెడుతాం అంటే ఊరుకునేందుకు సిద్ధంగా లేమని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## దీపావళికి 2వేల ప్రత్యేక రైళ్లు

**• కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 24:** దీపావళి, ఛట్‌పూజ పండుగల సందర్భంగా 2వేల ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో రెండులక్షల మంది ప్రయాణికులకు ఎంతో ఊరటనిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ గురువారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరించారు. కేబినెట్ రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. ఏపీ రాజధాని అమరావతి రైల్వేలైన్‌కు ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కృష్ణా నదిపై కొత్తగా 3.2 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెన నిర్మించనున్నట్లు చెప్పారు. అమరావతిని హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, నాగ్‌పూర్‌తో అనుసంధానించనున్నట్లు తెలిపారు. అలాగే. ఉత్తర బిహార్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానించేందుకు నార్కటియాగంజ్ రక్సాల్, సీతామర్హి, దర్భంగా ? సీతామర్హి ముజఫర్‌పూర్ మార్గాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. రూ.4553కోట్ల వ్యయంతో 256 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నిర్ణయంతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.1000కోట్లతో వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు.ం

## విద్యార్థులకు చిన్ననాటి నుంచే సంస్కృతి అలవర్చాలి


**• మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24 :** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు విద్యార్థి దశ నుంచే అలవాటు చేయాలని మాజీ ఉపరాష్టపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కాకర్ల సుబ్బారావు శతజయంతి వేడుకల్లో భాగంగా మాదాపూర్ శిల్పకళా వేదికపై ఇంటర్నేషనల్ స్కూల్ షేక్‌పేట్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కిమ్స్ ఆసుపత్రి వ్యవస్థాపకులు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ చిన్నారులు ఫోన్లలకు అలవాటు పడి మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని, వారిని వాటికి దురంగా ఉంచాలన్నారు. చిన్నారులకు ఏం నేర్పిస్తామో వాటినే అలవాటు చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. కాకర్ల సుబ్బారావు వైద్య రంగంలో చేసిన కృషిని వివరిస్తూ విద్యార్థులు నాటికను ప్రదర్శించారు.

## బాణాసంచా దుకానాలకు లైసెన్స్ తప్పనిసరి

**• జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వెల్లడి**



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24 :** నగరంలో దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు, హోల్ సేల్ దుకాణాలకు రూ.66 వేలు లైసెన్స్ ఫీజు నిర్ణయించినట్లు కమిషనర్ ప్రకటించారు. బాణ సంచా దుకాణాలను ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని సూచించారు. అదేవిధంగా స్టాల్స్‌కు ఏర్పాటు చేసే విద్యుత్‌కు సంబంధించి నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అందుకు దుకాణాల యజమానులే బాధ్యత వహించాలని కమిషనర్ తెలిపారు. కాలనీలు, బస్తీలకు దూరంగా మైదానాలు, పెద్ద హాల్స్‌లో తగిన ÷ర్ సేఫ్టీతో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్, జీహెచ్ఎంసీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు, న్యాయస్థానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని సూచించారు.కొన్ని టపాసుల అమ్మకాలపై నిషేధం ఉందని, వాటి అమ్మకాలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాదారుల తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

## డిపిఆర్ లేకుండానే మూసీ పునరుద్దరణ

**• ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఈటెల**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24 :** మూసీ పునరుజ్జీవానికి ఇళ్లు కూల్చడం దేనికని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. మూసీ విషయంలో ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తున్న తీరును భాజపా ఖండిస్తోందన్నారు. భాజపా ఎప్పుడూ పేదల పక్షానే ఉంటుందని స్పష్టం చేశారు. డీపీఆర్ లేకుండా మార్కింగ్ ఎట్లా చేస్తావ్ రేవంత్.. నిన్ను ఎన్నుకుంటే పేదల బతుకు ఇట్లా ఆగం చేస్తావా? గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరిట క్రమబద్ధీకరణ చేసింది. వాటిని భారాస స్థిరాస్తి వ్యాపారులు పేదలకు విక్రయించారు. మళ్లీ ఇప్పుడు ఆ పార్టీ నేతలే మొసలి కన్నీరు కారుస్తున్నారు. చెరువులన్నీ క్లీన్ చేయండి అభినందిస్తాం. డ్రైనేజీ నీరు మూసీలో కలవకుండా చూడండి. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు. అందులో విష రసాయనాలు కలుస్తున్నాయి. వాటిని అరికట్టి డైవర్షన్ చెయ్యి చాలు. ఎక్కడైనా ఎస్టీపీలు పనిచేస్తున్నాయా? పనిచేస్తే ఇంకా దుర్గంధం ఎందుకుంది. గత సీఎం హుస్సేన్ సాగర్‌ను ఎందుకు బాగు చేయలేదు. సచివాలయం బఫర్ జోన్‌లో కట్టలేదా? పేదల ఉసురు మంచిది కాదు.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటాం. శుక్రవారం జరిగే మహాధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి' అని ఈటల పిలుపునిచ్చారు.

## తెలంగాణలోనే సొంతంగా సీడ్ గార్డెన్: మంత్రి తుమ్మల

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 24:** భవిష్యత్తులో తెలంగాణలోనే సొంతంగా సీడ్ గార్డెన్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మలేసియా పర్యటనలో ఉన్న మంత్రి.. రెండో రోజు పలు సంస్థలను సందర్శించారు. ప్రపంచంలో అతి పెద్ద వ్యాపార ఆధారిత క్రూడ్ ఫామాయిల్ ఉత్పత్తిదారుల్లో ఒకటైన ఎఫ్‌జీవీ కంపెనీ సీడ్ గా÷–డ్గ÷న్‌ను సందర్శించారు. నర్సరీలను, అధునాతన సాంకేతిక పద్ధతులతో ఉన్న విత్తన కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆ కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సొంతంగా సీడ్ గా÷–డ్గ÷న్ ఏర్పాటుకు ఎఫ్‌జీవీ కంపెనీ సహకరించాలని కోరారు. అందుకు రాష్ట్ర భాగస్వామ్యంతో పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం ఎఫ్‌జీవీ కంపెనీ ర్గి÷నైరీ కర్మాగారాన్ని సందర్శించి అక్కడ తయారు చేసే వివిధ ఉత్పత్తులను మంత్రి పరిశీలించారు. కంపెనీ తీసుకునే జాగ్రత్తలు, వివిధ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న డిమాండ్ గురించి మంత్రి తుమ్మలతోపాటు అధ్యయన బృందానికి ఆ సంస్థ ప్రతినిధులు వివరించారు.

## కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన జర్నలిస్ట్ నాయకులు

● తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్



**తొలి అక్షరం/దంతాలపల్లి, ఆక్టోబర్24:** గురువారం రోజున ఇటీవల కాలంలో గాయపడి ట్రీట్మెంట్ చేయించుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని , తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్,తోటి సహచర జర్నలిస్టులు వేల్పుల మహేష్ వీరాంజనేయులు పల్లె దేవేందర్ వేల్పుగొండ రమేష్ లు హైదరాబాదులో ఉన్న ఆమె సొంత నివాసం పరామర్శించడం జరిగింది.

## పోలీసు అమరవీరుల దినోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించిన ఎస్సై పిల్లల రాజు



**తొలి అక్షరం/దంతాలపల్లి, ఆక్టోబర్24:**పోలీసు అమరవీరుల దినోత్సవం ఫ్లాగ్ డే వారోత్సవాలలో భాగంగా గురువారం రోజు దంతాలపల్లి ఎస్ఐ పి రాజు సిబ్బందితో, మండలంనకు సంబంధించిన ప్రజలతో బైక్ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించారు.

## సికింద్రాబాద్ రైలు నిలయంలో ఎంపిలతో సమావేశం

**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 24:** సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఎంపీలతో సౌత్ సెంట్రల్ రైల్వే జి ఎం అరుణ్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో గురువారం కీలక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ గారు రైళ్ల హాల్టింగ్,కొత్త రైల్వే లైన్, రైల్వే అండర్ బ్రిడ్జిలు,ఇజ్జత్ పాస్ మరియు అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో తాము ప్రతిపాదించిన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## దికొండ శ్రీనివాస్ తల్లి మల్లమ్మ భౌతిక దేహానికి నివాళు లర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, అక్టోబర్ 24:** మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలం నాంచారి మదూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దికొండ శ్రీనివాస్ గారి తల్లి మల్లమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వెంట బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీ

**తొలి అక్షరం/నర్సింహులపేట, 24:** మండల కేంద్రంలో పోలీసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్సై మాలోత్ సురేష్ ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి ఎస్సై మాలోత్ సురేష్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలు పోలీసు సిబ్బందిని అంతిమ క్రమశిక్షణ మరియు అంకితభావంతో సామాజిక సామరస్యం మరియు శాంతిని నెలకొల్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలువురు యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు వస్తువులు పంపిణీ

● పిల్లలకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయం

● చిల్లంచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంద జయ



**తొలి అక్షరం/మరిపెడ, అక్టోబర్ 24:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో ఉన్న ఎంపీపీ ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు గుర్రం వెంకన్న కుమారుడు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సామాగ్రి పంపిణీ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బిక్షం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు విచ్చేసి మాట్లాడుతూ ఉన్న ఒకటో తరగతి నుంచి 5వ తరగతి చదివే పిల్లలందరికీ పరీక్ష ప్యాడులు వాటర్ బాటిల్స్ పెన్నులు స్కేలు పెన్సిల్ చాకమార్ ఎరైజర్ వంటి పిల్లలకు అవసరమయ్యే సుమారు 5000 రూపాయల విలువచేసే సామాగ్రిని పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని ఇలాంటి సేవా కార్యక్రమాలు అభ్యుదయ భావాలు కలిగిన వారు మాత్రమే చేయగలరని అవసరార్థులకు సేవ చేయడం సేవా గుణం కలిగినటువంటి వారికి మాత్రమే సాధ్యమవుతుందని అలాంటి గుణం కలిగినటువంటి గుర్రం వెంకన్న గారు అభినందనీయులని వారు స్ఫూర్తినిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని వారి యొక్క కుమారుడు మనుదీప్ శత సంవత్సరాలు ఆరోగ్యంగా జీవించి బాగా చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆశీర్వదించారు.పాఠశాలలో పుట్టినరోజు జరుపుకుంటున్న చిరంజీవి వర్మ కూడా మనుదీప్ తో కేక్ కట్ చేయడం జరిగింది వెంకన్న మాట్లాడుతూ ఈ పాఠశాలకు వచ్చాక పిల్లలు పరీక్ష ప్యాడు లేక ఇబ్బంది పడుతుండటం అదేవిధంగా నోట్ బుక్ పై గీతలు కొట్టడానికి ఇబ్బంది పడడం చూసి అదేవిధంగా ప్రతిరోజు భోజనానంతరం నీళ్లు తాగడానికి వాటర్ బాటిల్స్ లాంటివి అవసరమని గుర్తించి ఉడతా భక్తిగా పిల్లలకు సహాయం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకునే అవకాశం కల్పించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి విద్యార్థిలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ రాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షం లక్ష్మణ్ ప్రసన్న వాణి రాజేశ్వరి రాయిపల్లి యాకయ్య విజయ్ మధు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బైక్ ర్యాలీ

● పెద్దవంగర ఎస్ ఐ క్రాంతి కిరణ్ తహసీల్దార్ మహేందర్





**తొలి అక్షరం/పెద్దవంగర అక్టోబర్ 24:**మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన పెద్దవంగర మండల స్థానిక ఎస్ ఐ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వేలాది మంది పోలీసులు విధినిర్వాహణలో ప్రాణాలు కోల్పోయారని అక్టోబర్ 21 నుండి దేశవ్యాప్తంగా పోలీసు వారోత్సవాల దినాన్ని జరుపుకుంటున్నారని గుర్తు చేశారు ప్రతి సంవత్సరం స్మరకార్థం పోలీస్ పతాక దినంగా పాటిస్తామని దేశాన్ని శాంతియుతంగా ఉంచేందుకు వేలాది మంది పోలీసులు తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారుమండల తహసీల్దార్ మహేందర్.పోలీస్ సిబ్బంది సంతోష్. ఈర్య నాయక్. శ్రీనివాస్. రమేష్.ప్రశాంత్. మండల ప్రెస్ క్లబ్ సభ్యులు కందుల బుచ్చన్న. గుల్లపల్లి సదానందం. కుమ్మరి రామ్మూర్తి. తులసి వేణు. రమేషు. కందుల శ్రీశైలం. చింతల ఐలయ్య. బాలాజీ నాయక్. బిస్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎల్ హెచ్ పి ఎస్(నంగారభేరి) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ చందులాల్



**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 24:** లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఆంగోత్ చందూలాల్ ని రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ ప్రకటించారు. గురువారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. మహబూబాబాద్ జిల్లా, చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం, ధూమ్డా తండాకు చెందిన, ఆంగోత్ చందులాల్, తెలంగాణ ఉద్యమం తో పాటు విద్యా రంగ సమస్యల పై,సామాజిక ఉద్యమంలో ముందుండి పోరాటం చేస్తూ, గిరిజన హక్కులకై పోరాటం చేస్తున్న అంగోత్ చందూలాల్ నీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం చేశామని రాష్ట్ర అధ్యక్షుడు ముడావత్ రాంబల్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్ కు ధన్యవాదాలుద

## ఆస్తి తగాదాల కారణంగా అన్న పై తమ్ముడి దాడి



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 24:** నర్సంపేట మండల పరిధిలోని ఇటుకలపల్లి లో గురువారం బుర్ర వెంకటేశ్వర్లు అనే వ్యక్తిపై అతని తమ్ముడు శ్యామ్ సుందర్ కర్రతో దాడి చేశాడు.ఈ ఘటనలో బుర్ర వెంకటేశ్వర్లు తలకు తీవ్రగా గాయం అవడంతో అతడిని హుటాహుటిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు గాయం బలంగా అవ్వడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. అయితే స్థానికుల కథనం ప్రకారం ఆస్తి తగాదాల నేపథ్యంలో గొడవ జరిగిందని ప్రాథమిక సమాచారం తో విచారణ చేపట్టిన పోలీసులు.

## సొంతగూటికి చేరిన దాట్ల మాజీ సర్పంచ్

● అనపర్తి మాణిక్యమ్మ వెంకటయ్య





**తొలి అక్షరం/దంతాలపల్లి, అక్టోబర్ 24:** దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అనపర్తి మాణిక్యమ్మ వెంకటయ్య తన కుమారుడు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న తో కలిసి , కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాలాజీ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలు అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్, మాజీ ఎంపిటీసి కొమ్మినేని సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుండాలా ఐలయ్య, బాలాజీ, సాదులింగారెడ్డి, నవీన్ రెడ్డి, గురుపాల్ రెడ్డి, గుర్రాల లింగయ్య, మిడతపల్లి వీరన్న,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న డిఎ బిల్లులను వెంటనే చెల్లించాలి:ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



**తొలి అక్షరం/దంతాలపల్లి, అక్టోబర్ 24:** ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఐదు విడుతల డి.ఏ లను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయులకు సంబంధించిన జి.పి.ఎఫ్. టి.జి.ఎల్.ఐ, మెడికల్ రీయింబర్స్మెంటు, సరండర్ లీవ్, సప్లిమెంటరీ బిల్లులో చేసిన శాలరీలు వంటి బిల్లులు నెలల తరబడి ఈ-కుబేర్ల లో పెండింగ్ లో ఉన్నవాటిని వెంటనే చెల్లించాలని, అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు 'మినిమమ్ బేసిక్' వర్తింపజేయాలని,కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రతి సంవత్సరము 10 శాతం చొప్పున పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, దంతాలపల్లి మండల విద్య అధికారిఎం.. శ్రీదేవి, దంతాలపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుఏ. శ్రీదేవి, జిల్లా కోశాధికారి కే. నాగ మల్లయ్య, యుటిఎఫ్ దంతాలపల్లి మండల అధ్యక్షులు కొండ యాకయ్య , ప్రధాన కార్యదర్శి కే .వంశీకృష్ణ, ఇ. రమేష్ , ఏ.చిరంజీవి, సాదిక్ ఆలీ ,రవి, చైతన్య, భవాని, కళ్యాణి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ఆపన్న హస్తం త్రిమూర్తి సీడ్స్ అసలైన నేస్తం: సేల్స్ ఆఫీసర్ శ్యామ్




**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 24:** ఖానాపురం మండల కేంద్రంలో ని కోడ్తి మార్ట్ తండాలో జాటోత్ నరసింహాకి సంబంధించిన.తన 8 ఎకరాల వరి పంటను చుట్టూపక్కా గ్రామల ఇతర రైతులు దాదాపు150మంది సందర్శిం చడం జరిగింది.సందర్భంగా రైతు నరసింహ మాట్లాడుతూ..త్రిమూర్తి స్లిమ్ సీడ్స్ ద్వారా అధిక దిగుబడితో పాటు ఇతర రోగాలను తట్టుకొని రైతుకు అండగా నిలబడే శక్తి ఉందని తద్వారా పంట మంచిది దిగుబడిని అందిస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ త్రిమూర్తి సేల్స్ ఆఫీసర్ శ్యామ్ మాట్లాడుతూ..త్రిమూర్తి విత్తనాలు వరి,మొక్కజొన్న,మిరప,పలు పంటలకి సంబంధించినటువంటి విత్తనాలతో అధిక దిగుబడి వస్తుంది కాబట్టి రైతులు అధిక దిగుబడి పంటల కోసం త్రిమూర్తి విత్తనాలనీ వాడడం మంచిదని అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ పాలపర్తి వెంకటేశ్వర్లు,శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీ.తొగరు శ్రీనివాసరెడ్డి,రైతులు ధరావత్ రాజేందర్,గూగులోత్ కిషన్, లావుడియా రాము,తదితరులు పాల్గొన్నారు.

# కేవలం రూ,938.చెల్లించి కొత్త మీటరు పొందండి..

● తొర్రూరు విద్యుత్తు డివిజనల్ ఇంజినీర్ మధుసూదన్..

**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 24:**మీటరు లేకుండా ఉండి ఉచిత విద్యుత్తు పొందగోరు వారు కేవల రూపాయలు 938 చెల్లించి మీటరు పొందలాని తొర్రూరు విద్యుత్తు డివిజనల్ ఇంజినీర్ మధుసూదన్ కోరారు.గురువారం నెల్లికుదురుమండలంలోని నర్సింహులగూడెం గ్రామ శివారు సుందర్ తండాలో తొర్రూర్ విద్యుత్ డిఈ మధుసూదన్ స్థానిక విద్యుత్ ఏఈ భార్గవి తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మీటర్లు లేని విద్యుత్తు వినియోగదారులకు విద్యుత్తు వినియోగంపట్ల తండా వసూలుకు అవగాహన కల్పిస్తూ తండాలో విద్యుత్ మీటర్లు లేని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ మీటర్లు ఇంటికి అమర్చుకోవాలనిసూచించారు. మీటర్లు లేని ప్రతి ఒక్కరూ విద్యుత్ అధికారులకు సహకరించి 938 రూపాయలు చెల్లించినట్లయితే కొత్త మీటర్లు అమర్చుతారని డీఈ తెలిపారు. అనంతరం ఆలేరు గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీలో రెండు లక్షల నలభై వేల రూపాయల విలువ గల అదనపు ట్రాన్స్ఫార్మర్ ను డిఈ మధుసూదన్, ఏఈ భార్గవి కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మునిగలవీడు సబ్ స్టేషన్లైన్ మెన్ లు విద్యుత్ సిబ్బంది శేఖర్,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సహాయనిధి పథకం ద్వారా 12 లక్షల రూపాయలు దళిత కుటుంబాలందరికి అందించాలి

● దళితరత్న కోండ్ర ఎల్లయ్య

**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 24:** ఎంఆర్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం దర్మారపు ఎలేందర్ అధ్యక్షతన స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జాతీయ కార్యదర్శి కోండ్ర ఎల్లయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఉన్న దళిత కుటుంబాలందరికి తమ ఎన్నికల మేనిఫెస్టో లో 12 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ మేరకు దళితులందరు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారాన్ని అప్పగించారని అందుకే రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశానుసారం ఈనెల 26 వ తేదీన అన్ని మండల కేంద్రాలలో ఎం ఆర్ ఓ ఆఫీసుల ఎదుట తాసిల్దార్లకు మెమోరండం సమర్పించడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అన్ని మండలాల అధ్యక్షులు స్థానిక మండల కేంద్రాలలో ఎం ఆర్ ఓ లకు మెమోరండం సమర్పించాలని పిలుపునిస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల విజ్ఞప్తి మేరకు తప్పకుండా ఈ పథకాన్ని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అంతేకాక ఎస్ సి ల ఎ బి సి డి వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు రాష్ట్రాలవారిగా విభజన చేసుకోమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని ఈ తీర్పును అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్ సి ల ఎ బి సి డి వర్గీకరణ అమలు చేస్తానని నిండు అసెంబ్లీలో చెప్పి మాట మార్చి వర్గీకరణ చేయకుండానే డి ఎస్ సి నియామకాలు చేయడం వలన మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్ర నష్టం జరిగిందని ఇప్పటికైనా కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వర్గీకరణ ప్రక్రియ వెంటనే అమలు చేయాలని సి ఎం రేవంత్ రెడ్డికి ఎంఆర్పిఎస్ రాష్ట్ర కమిటీ పక్షాణ విజ్ఞప్తి చేయుచున్నాం. ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పులి శ్రీను, మహజన మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రాధ,ఎంఆర్పిఎస్ మహిళా మండల అధ్యక్షురాలు కుక్కల సుధారాణి, సాలమ్మ,దేవి ఉపేందర్, నీరుడు బాలరాజు, సందీప్, బాలకృష్ణ, యశ్వంత్, రాజేందర్, రాజు, కన్నయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యతకు నిదర్శనం సకల ఉద్యోగుల సమారాధన

● అందరూ పాల్గొని విజయవంతం చేయాలి

● మెడికల్ సువరింటెండెంట్ డాక్టర్ కృపాఉష




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 24:** సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరగతలపెట్టిన వనసమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి జి వి వి పి హాస్పిటల్ మెడికల్ సువరింటెండెంట్ డాక్టర్ కృపాఉష కోరారు. తిరుమలాయపాలెం టి జి వి వి పి హాస్పిటల్ లో గురువారం నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం లో భాగంగా జరప తలపెట్టిన వనసమారాధన కార్యక్రమానికి సంబందించిన గోడపత్రిక, కరపత్రాన్ని మెడికల్ సూపరింటెండెట్ కృపాఉష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరుగా జరిగే ఈ కార్యక్రమం లో ప్రతీ ఉద్యిగి పాల్గొని సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పాలని ఆమె ఆకాంక్షించారు. కార్యకమంలో డాక్టర్ అమర్ సింగ్, డాక్టర్ ఎం నాగేశ్వరరావు, డాక్టర్ రాజకుమార్, TNGOs నాయకులు జడ్ ఎస్ జయపాల్, బుసా చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్, హెడ్ నర్స్ దయమణి, విజయలక్ష్మి, రాజేశ్వరి, ల్యాబ్ ఇంచార్జ్ వి వీరయ్య, రేడియో గ్రాఫర్ ఎం చంద్రశేఖర్, కొప్పుల దిలీప్, దూప్సింగ్, స్టాఫ్ నర్స్ లు స్వర్ణలత, ఝాన్సీ, ఫార్మాసిస్ట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఎం పి డి ఓ, తహసీల్దార్, పోలీస్ స్టేషన్ లలో ఆవిష్కరణలు. సకల ఉద్యోగుల సమారాధన కార్యక్రమానికి సంబందించిన గోడ పత్రికలు, కరపత్రాలను ఎం పి డి ఓ కార్యాలయ సువరింటెండెంట్ శారదదేవి, ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సహాయకులు శ్రీనివాస్, ఎపిఎం అలివేలు మంగ, మండల వ్యవసాయధికారి సీతారామిరెడ్డి, పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ ఏ లక్ష్మన్, వీరయ్య, సహాయకురాలు లాహిరి, ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ కూచిపూడి జగదీశ్ పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు రైళ్ల హాల్టింగ్, ఇజ్జత్ పాస్ పునరుద్ధరణ చేయాలి

● రైల్వే సీఎం అరుణ్ జెన్నీతో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరావు




**తొలి అక్షరం/కేసముద్రం అక్టోబర్ 24:** గురువారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఎంపీలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి , సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో గురువారం కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మరియు రైల్వేశాఖ అధికారులు పాల్గొన్నారు. .కేసముద్రం రైల్వే స్టేషన్లో : గతంలో కేసముద్రం రైల్వేస్టేషన్లో హాల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్,పద్మావతి ఎక్ప్రెస్ (అప్),కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్,సాయినగర్ షిర్డీ,సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్ లను పునరుద్ధరించాలని కోరారు,అదే విధంగా ముఖ్యంగా కేసముద్రం చుట్టుపక్కల గ్రామాల ప్రజల అవసరాలకు అనుగునంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళ్లు కేసముద్రంలో హాల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుంది అని అన్నారు,రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని రెండవ ప్లాట్ ఫారం పై టికెట్ కౌంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు.కేసముద్రం స్టేషన్ పరిధిలో అండర్ బ్రిడ్జి త్వరగా మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు,తాళ్ల పూసపల్లి వద్ద గేట్ నెంబర్ 79 ఎస్ నెంబర్ 428/10-12 వద్దా అండర్ పాస్ బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలని తెలిపారు.వారితో పాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బోడ విక్కిరామచందర్,తదితరులు ఉన్నారు.

# మిషన్ భగీరథ నిధులతో వార్డులోని అన్ని కాలనీలకు మంచినీటి పైపులైన్ నిర్మాణం

● వార్డ్ కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి రఘు



**తొలి అక్షరం/మహబూబాబాద్, అక్టోబర్ 24:** ఈరోజు కాలనీవాసుల సమక్షంలో ప్రారంభోత్సవం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ గతంలో 23వ వార్డులోని బాబా గుట్ట కాలనీ ఫైర్ స్టేషన్ కాలనీ ఎన్జీవోస్ కాలనీ శ్రీరామ్ బద్రన్న కాలనీ మిలిటరీ కాలనీలోనీ ప్రజలు తీవ్ర నీటి ఎద్దడితో బాధపడే వారిని మేము గెలిచిన నాలుగు సంవత్సరాలలో రెండు సంవత్సరాలు కరోనాతో బాధపడినప్పటికీ మిగిలిన సమయంలో ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి మిషన్ భగీరథ నిధుల తో వార్డులోని అన్ని కాలనీలకు మంచినీటి పైపులై నిర్మాణం చేపట్టి నీటి ఎద్దడి సమస్యకు పూర్తి పరిష్కారం చూపించడం జరిగిందని మిషన్ భగీరథ ద్వారా జరగని కొన్ని మిగులు పనులను మున్సిపాలిటీ నిధులతో పూర్తిచేసి వార్డు మొత్తం కూడా నీటి ఎద్దడి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా పనిచేయడం జరుగుతుందని ఇంకా కూడా కొన్ని ప్రాంతాలలో చిన్న చిన్న నీటి సమస్యలు ఉన్నవని వాటిని కూడా రాబోయే కాలంలో సంపూర్ణంగా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వార్డు అభివృద్ధిలో భాగంగా మంచినీటి పైపులై నిర్మాణం విషయంలో కానీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణం విషయంలో కానీ 23వ వార్డు ప్రజలు సంపూర్ణంగా సహాయ సహకారాలు అందించారని వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు గతంలో మునిసిపాలిటీ నిధుల నుండి మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ మారినేని వెంకన్న మరియు మున్సిపాలిటీ అధికారుల సహాయ సహకారాలతో ఎన్నో పనులు నిర్వహించడం జరిగిందని అదేవిధంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మరియుఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మరియు మాజీ ఎంపీ మాలోత్ కవిత మరియు మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సిడిఎఫ్ మరియు ఎంపీ లాడ్ నిధుల నుండి సిసి రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలియజేశారు రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.వార్డు ప్రజలు మామిడి దశరథ ఎండి ఇక్బాల్ ఉమేష్ ఐలయ్య సలీం జర్పుల బాలు భద్రమ్మ నరాల మల్లేష్ వెంకన్న హేమ సరిత సంధ్య కనకమ్మ యాకూబి తదితరులు పాల్గొన్నారు

# మండలంలో కేంద్ర బృందం పర్యటన



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 24:** చెన్నారావుపేట మండలంలో ఎల్లయ్య గూడెం, లింగాపురం గ్రామాలలో కేంద్ర గ్రామీణాభివృద్ధి లైవ్లివుడ్ మానిటరింగ్ టీం సుబ్రహ్మణ్యంరెడ్డి గారు జయప్రకాష్ లు పర్యటించి, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో ఏ విధంగా వినియోగించుకుంటున్నారో గ్రామ సంఘం మహిళలను, లబ్ధిదారులను, అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మొదటగా ఎల్లయ్యగూడెం, రెండవ గ్రామం లింగాపురం లో పర్యటించిన టీం సభ్యులు మహిళా సంఘాల ద్వారా జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పొందుతున్న వివిధ పథకాలను అడిగి తెలుసుకోవడం జరిగింది, బ్యాంకుల ద్వారా అందుతున్న సేవలు, బీమా సేవలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు లబ్ధి పొందిన సభ్యులచే ముచ్చటించడం జరిగినది, కేంద్ర టీం సభ్యులు సుబ్రహ్మణ్య రెడ్డి గారు మాట్లాడుతూ మహిళా సంఘాల పనితీరు ,వారు ఆర్థికంగా ఎదిగిన తీరు, ప్రశంసనీయమని, మానవియ కోణంలో ఒకరి కోసం అందరూ సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని, తెలిపారు, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పూర్తిస్థాయిలో సాధించడంలో ,సంగాల మహిళలు క్రియాశీలకంగా పనిచేసారని కొనియాడారు, గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన ఏవెన్యూ ప్లాంటేషన్, ఎమ్ఐ ట్యాంక్ బండ్ కార్యక్రమాలు, ఎస్సారెస్పీ కెనాల్, ఆయిల్ ఫామ్, మొదలగునవి ఫీల్డ్ విజిట్ చేసి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రశంసించారు,రెండు గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాలను ఉద్దేశించి చెన్నారావుపేట మహిళలు ఆర్థిక అభివృద్ధిలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవడంలో, చురుకైన పాత్ర పోషిస్తున్నారని అభినందించారు, మహిళలు మానవీయ కోణంలో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని, అధికార బృందం ఉపాధి హామీ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది మంచి సమన్వయంతోపనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు మీ టీం సాధించాలని కేంద్ర టీం సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి గారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి శ్రీవాణి గారు,, డిఆర్డిఓ కార్యాలయం నుండి లైసెనింగ్ పర్సన్ సుధాకర్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీలత సుజాత మంజుల కట్టయ్య, ఉపాధి హామీ సిబ్బంది సురేందర్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు వివోఏలు రెండు గ్రామాలలో గ్రామాట్కక్య సంఘం అధ్యక్షులు మహిళా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాదారుల ఆటలు ఇక సాగవు..!!

● తహసిల్దార్ కోడి చింతలరాజు ● రెవెన్యూ ఉద్యోగుల నబ్యాడ్జీలతో నిరసన



**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 24:** ఇసుక అక్రమ రవాణా దారులను ఇకఆటలు సాగవని తహశీల్దార్ కొడిచింతల రాజు హెచ్చరించారు.గురు వారం మండల మండల రెవెన్యూ కార్యాలయం ముందు ఇటీవల ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులపై దుర్భాషలాడి దాడికి యత్నించడానికి నిరసిస్తూ రెవెన్యూ అధికారులు నల్లా బ్యాడ్జీలతోనిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కోడి చింతల రాజు మాట్లాడుతూ,మండల కేంద్రంలో బ్రాహ్మణ కొత్తపల్లి ఆకేరు వాగులో బుధవారం నాడు అక్రమ ఇసుక తరలిస్తున్నట్లు రెవెన్యూ కార్యాలయానికి సమాచారం అందడంతో ఆర్ ఐ రెహమాన్ అక్కడికి చేరుకొని నివారిస్తున్న క్రమంలో అక్రమ ఇసుక దళారులు రెహమాన్ ను చుట్టుముట్టి నానా బూతులు తిడుతూ దాడికియత్నం చేశారని, విషయాన్ని స్వయంగా తనకు తెలియజేయడంతో హుటాహుటిన తన సిబ్బందితో అక్కడికి చేరుకొని నివారించే క్రమంలో తనపై బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తనకు అధికార పార్టీ అండదండలు మెండుగా ఉన్నాయని నానాదుర్భాషలాడి తనపై దాడికియత్నం చేశాదన్నారు.అధికారం మాది గవర్నమెంట్ మాది వేం నరేందర్ రెడ్డి మనుషులం ఏ సెక్షన్ పెట్టుకుంటావో పెట్టుకో అని నానా బూతులు తిట్టారని సంఘటనపైస్థానిక పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇక పై అక్రమ ఇసుక మాఫియాకు పాల్పడుతున్న ఎంతటి వారైనా వదిలేది లేదన్నారు. ఒక మెజిస్ట్రేట్ అధికారిగా తనకు జరిగిన అవమానం దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తూ సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన వాపోయారు.ఈ కార్యక్రమంలో డిటి తరంగణి సర్వేయర్ భాషా మియా రికార్డ్ అసిస్టెంట్ శేఖర్ కంప్యూటర్ ఆపరేటర్ మధు రాజు దివ్య కవిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఆమరుల త్యాగాలను స్మరిస్తు పోలీసుల బైక్ ర్యాలీ..

అమరులను సేవలు మరువలేనివి: ఎస్సై చిర్ర రమేష్ బాబు..



**తొలిఅక్షరం/ నెల్లికుదురు అక్టోబరు24:** విధి నిర్వహణలో హాశు వులు భాషిన పోలీసు అమరవీరుల సేవలు స్మరిస్తూ పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు.గురువారం మండల కేంద్రంలో పోలీస్ లు స్మరించుకుంటూ బైక్ ర్యాలీ నీ ఎస్సై ప్రారంభించారు.ఈ సందర్భంగా అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో కుటుంబాం కంటే విధి నిర్వహణ ముఖ్యమని భావించారని వారికివారి కుటుంబాలకుఎంత చేసిన సేవ తక్కువే అన్నారు.వారి కుటుంబాలను ఆదుకోవడం మన కర్తవ్యంమని అన్నారు. అశూవులు బాషిన పోలీస్ అమరవీరులకు ఘనంగా,శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.పోలీస్ సిబ్బంది,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లె గడప గడప ఎయిడ్స్ అవగాహనకై ప్రచారం..




**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 24:** గురువారం మహబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని మార్కెట్ అంగడి సంతలో ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలనే సంకల్పంతో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో దిశ ములుగు వారి సమన్వయంతో ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ అధ్యక్షతన స్పందన జానపద కళారంజని వారి చే కళాజాత నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పల్లె పల్లె గడప గడప ప్రచారం చేపడుతూ, ప్రతి ఒక్కరికి తెలియపరచి అవగాహన ఉంటే చాలా మేలు జరుగుతుందని కళాకారులచే అలరించే ఆటాపాట లతో అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని, ఎవరైనా వివక్ష చూపితే చట్టం 2017 ప్రకారం వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఏదైనా సమాచారంకై టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి ఫోన్ చేసి సలహాలు సూచనలు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది అవుట్ రిచ్ వర్కర్ రమాదేవి, సరోజన, యాకయ్య, జ్యోతి, చిట్టెమ్మ, పాజిటివ్ నెట్ వర్క్ సూర్య, కళాకారులు పోలేపక రమేష్, వేంకటాద్రి, రవి, రాజేందర్, శివ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడిన గీత కార్మికునికి గాయాలు



**తొలిఅక్షరం/నర్సంపేట, అక్టోబర్ 24:** నర్సంపేట మండల పరిధిలోని దుగ్గొండి మండలంలోని చంద్రయ్య పల్లి గ్రామానికి చెందిన గడ్డమీది చేరాలు గౌడ్ గురువారం మల్లంపల్లిలోని తాటివనంలో తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు వెంటనే స్పందించిన తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.గీత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పర్వతగిరి మండల కార్యదర్శిగా నియామకం ధోని మహేందర్

**తొలి అక్షరం /పర్వతగిరి అక్టోబర్ 24:** సమాచార హక్కు రక్షణ చట్టం 2005. పర్వతగిరి మండలం కార్యదర్శి గా పర్వతగిరి మండలం, ఏనుగల్లు గ్రామానికి చెందిన ధోని మహేందర్ కార్యదర్శి గా నియమించినట్లు సమాచార హక్కు రక్షణ చట్టం వర్ధన్నపేట కన్వీనర్ ఎద్దు రాహుల్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ధోని మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన ఈ రాష్ట్ర కమిటీకి మరియు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలుపుతూ తన పై వున్నా బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని సమాచార హక్కు రక్షణ చట్టాన్ని ప్రజల్లోకి విస్తీరంగా అవగాహన కల్పించడానికి సహాయపడతానని పేర్కొన్నారు.



# డోర్నకల్‌ని అభివృద్ధి చేస్తా...

- మాట ఇచ్చి నిలబెట్టుకున్న ప్రభుత్వం
- కెసిఆర్ చేసిన అప్పులు తీరుస్తూ అభివృద్ధి చేస్తున్నాం
- నియోజకవర్గ అభివృద్ధి కోసం 140 కోట్లు కేటాయింపు
- డోర్నకల్‌లో నియోజకవర్గంలోగత ప్రభుత్వంలో ఏమి అభివృద్ధి జరగలే
- డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్




**తొలి అక్షరం/నర్సింహులపేట,అక్టోబర్24:** ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. కెసిఆర్ చేసిన అప్పులను తీరుస్తూ.. అభివృద్ధి చేస్తున్నామని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో 54 కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ చేసిన రూ.7లక్షల అప్పులు మరియు పెండింగ్ లో ఉన్న రూ1.50 వేల కోట్ల రూపాయల బకాయిలను తీరుస్తూ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గానికి 14 కోట్ల ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధులతో అంతర్గత రోడ్లు,10 కోట్లతో మంచినీటి సరఫరా,75 కోట్లతో రెండు మున్సిపాలిటీల అభివృద్ధి,94 కోట్లతో నూతన రోడ్లు,15 కోట్లతో అంతర్గత రోడ్లు,పాఠశాల అభివృద్ధికి కొరకు నిధులు కేటాయించామన్నారు.తండాల అభివృద్ధి కొరకు ఇంకా 50 కోట్ల నిధులను తీసుకొస్తున్నట్లు తెలిపారు.మండలంలో పది చెరువులు ఉండగా తెగిన 8 చెరువులకు తాత్కాలిక మరమ్మతుల కొరకు నిధులు కేటాయించి టెండర్లు పిలిచామని త్వరలో పనులు చేపడతారన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఈ నెలాఖరు వరకు మంజూరు చేస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే మొత్తం30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అందులో డీఎస్సీ ద్వారా 11వేలు ఉపాధ్యాయుల నియామకాలను భర్తీ చేశామన్నారు.మరో 6 వేలు డీఎస్సీ నియామకాలు చేపట్టబోతున్నామని తెలిపారు.మాట నిలబెట్టుకునే చేతల ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి,అలువాల శ్రీనివాస్,ఎరనాగి రమేష్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ దశ్రు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్,పిఎసిఎస్ డైరెక్టర్ పోలేపల్లి రజనీకాంత్, రెడ్డి వెన్నం రవీందర్ రెడ్డి,ఎండి మహబూబ్ ఖాన్,గంధసిరి వెంకన్న,తోట సురేష్ కొండ్రెడ్డి ఎల్లారెడ్డి, చంద్రారెడ్డి, ఐలయ్య,వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలు శ్రేయోభిలాషులు ఉన్నారు.

# తిరుమలాయపాలెం మండలంలో ఎరువుల దుకాణాల తనిఖీ

- వ్యవసాయ సంచాలకులు అధికారి బి సరిత




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 24:** తిరుమలాయపాలెం మండలం లో మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాల గోడౌన్లను గురువారం వ్యవసాయ అధికారి బి సరిత నా రెడ్డి సీతారాం రెడ్డి ప్రదీప్ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ప్రతి డీలరు తప్పనిసరిగా పిఓఎస్ మిషను ద్వారా ఎరువుల అమ్మకం చేపట్టాలని దుకాణాలకు లైసెన్సులు బిల్ బుక్స్ టాకు వివరాలు రిజిస్టార్ గోడౌన్స్ యొక్క స్టాక్ ఎరువులను పి ఓ ఎస్ మిషన్ కు రిజిస్టార్కు గ్రౌండ్ బ్యాలెన్స్ కు ర్యాలీ అయ్యేలా చూడాలని చట్ట ప్రకారం ఎరువులను అమ్మాలని ఎవరైనా చట్టాన్ని అతిక్రమించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలియజేసినారు రైతులు కూడా ఎరువుల దుకాణాలకు మందులు కొనుగోలుకు వచ్చే సమయంలో తప్పనిసరిగా వారి ఆధార్ కార్డును తీసుకురావాలని వారి ఆధార్ కార్డు ద్వారానే ఈ మందులు కొనుగోలు చేయాలని తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో ఎంఏవో నా రెడ్డి సీతారాం రెడ్డి ఏ ఈ ఓ ప్రదీప్ పాల్గొన్నారు

# కురవిలో ఉచిత మెగా వైద్య శిబిరానికి అనుహ్య స్పందన..




**తొలి అక్షరం/కురవి,అక్టోబర్ 24:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రంలో ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మహబూబాబాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనుహ్యస్పందన లభించింది. ఈ.. వైద్యశిబిరంలో ప్రముఖ గుండెవైద్యనిపుణులు డాక్టర్ బి అశోక్ కుమార్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి దీప్తి పాల్గొని 140మందికి బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు నిర్వహించారు.వైద్యశిబిరానికి హాజరయిన వారందరికి ఉచితంగా మందులను కూడా అందజేశారు. మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ళ మురలీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ.. ఉచిత మేగావైద్యశిభిరంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రవిచంద్రారెడ్డి, అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు, సెక్రటరీ చాడా అశోక్ రెడ్డి, కోశాధికారి సిద్దార్థ్, లయన్స్ క్లబ్ సభ్యులు కరుణాకర్ రెడ్డి, టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, స్థానిక ప్రముఖులు నూతక్కి నరసింహారావు, వద్దుల సురేందర్ రెడ్డి, మేక దామోదర్ రెడ్డి, సంగెం భరత్, డాక్టర్ ఆర్ శ్రీనివాస్, దుడ్డెల వినోద్, సంగెం హర్షిత్, శ్రీనివాస్, ఆమెడ మల్లిఖార్జున్, దైదభద్రయ్య, కిన్నెర మల్లయ్య, మిర్యాల లచ్చయ్య, గంగరబోయిన రఘు, పిడమర్తి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పనిచేయండి.. పార్టీ గుర్తిస్తుంది

- పదవులు కావాలంటే.. ప్రజల్లో ఉండాల్సిందే
- డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



**తొలి అక్షరం/నర్సింహులపేట, అక్టోబర్ 24:** ప్రజల కోసం పనిచేయండి పార్టీ తనంతట అదే గుర్తిస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షుడు జిలకర రమేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవులు కావాలంటే ప్రజల్లో ఉండాల్సిందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆంధ్ర సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలతో ముందుకెళ్దాం అని పేర్కొన్నారు. ఎన్నికలలో నియోజకవర్గ మొత్తం గ్రామ గ్రామంలో ప్రచారం ముందుంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోట సురేష్, రజనీకాంత్, రవీందర్ రెడ్డి, అలవల శ్రీనివాస్ గుండాల భిక్షం వెంకన్న గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, మధు రెడ్డి, మహబూబ్ ఖాన్, చిర్ర సతీష్ గౌడ్, రవీందర్ రెడ్డి, దోమల యాదగిరి, కాషాయకన్నా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం....

- సన్న వడ్లకు MSPతో పాటు 500 బోనస్ ఇవ్వనున్న మన ప్రజా ప్రభుత్వం..
- రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది:ఎమ్మెల్యే



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 24:** పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామ ఐకెపి వసుంధర గ్రామైక్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను సమాకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోందని అన్నారు, అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గురుకులాలకు సన్న బియ్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలలలోనే 18వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు, మరో 3,4 నెలలలో మరో 12వేల కోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు మాట్లాడాలని సూచించారు. 43లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనీ అన్నారు. అర్హులైన రైతులందరికి రుణ జరుగుతుందని, ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు.. వర్ధన్నపేట నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలు మరియు పాక్స్ వార్ల అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు.హాలో రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం జనార్ధన్, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల గ్రామస్థాయి నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల హక్కులను కాపాడాలి

**- జక్కె.వీరస్వామి గౌడ్,రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,సర్దార్ సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం**





**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలకేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సర్వాయి గౌడ సంఘం టౌన్ ప్రెసిడెంట్ పలుసం.రాజేఆధ్వర్యంలో సమావేశం నిర్వహిచారు.ఈ సందర్భంగా జక్క, వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ" ప్రభుత్వాలు మారినా గీతకార్మికుల బతుకులు మారలేదని అన్నారు.సేఫ్టీ మోకులు ఇస్తున్న ప్రభుత్వం కంటితుడుపు చర్యగా లక్షల్లో గీతకార్మికులు ఉండగా వేలల్లో కేటాయించడం విచారకరం. ప్రభుత్వానికి చిత్తుద్ధి ఉంటే 250కోట్లు ఒకేసారి కేటాయిస్తే అందరికీ లబ్ది చేకూరుతుందని అన్నారు.బీసీ కులగణన పారదర్శకంగా నిర్వహించి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సూర్తిగా బహుజనులందరు ఐక్యంగా పోరాడి రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గడ్డం.శ్రీనివాస్ గౌడ్, కొయ్యడి.ప్రశాంత్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు కక్కెర్ల.నాగయ్య గౌడ్,ఉపాధ్యక్షుడు ఎలికట్టె.శ్రీనివాస్ గౌడ్,యూత్ అధ్యక్షుడు కల్లెపు.గణేష్ గౌడ్,జిల్లా మహిళ అధ్యక్షురాలు కక్కర్ల.రాధిక,నాయకులు కారింగుల.సురేష్ గౌడ్, అంబాల.రాంగోపాల్ గౌడ్,రాజు,కుమార్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలి



**తొలి అక్షరం/పర్వతగిరి , అక్టోబర్ 24:** పర్వతగిరి మండలం లోని అన్ని గ్రామాల నుండి పార్టీలకు అతీతంగా మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో అన్ని పార్టీలకు సంబంధించినటువంటి ముఖ్య నాయకులు మరియు ఉద్యమకారులు ఈ యొక్క సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో జంగిలి బాబు మాట్లాడుతూ ధర్మ యుద్ధ మహాసభ వరంగల్ లో నిర్వహించబోయే 26వ తారీఖున మందకృష్ణ మాదిగ గారి సభను అన్ని పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల నుండి ప్రతి ఒక్క మాదిగ మాదిగ ఉపకులాల నాయకులు కార్యకర్తలు, కులస్తులందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో వంగాల రవీందర్.జిల్లా ధర్మయ్య. చిన్నపాక శ్రీనివాస్. మాసాని యాకోబు. వల్లందస్ కుమార్. జిల్లా శ్రీనివాస్. బోట్ల వీరస్వామి. గడ్డం ఉదయ్. నరకుడు రవీందర్. కందికట్ల స్కైలాబ్ బాబు. జిల్లా అనిల్. మాసాని శ్రీనివాస్. రాపాక ప్రభాకర్ నక్క శ్రీకాంత్. చిన్నపాక రాజు. లింగాల జానీ. బొట్ల వెంకన్న. ధర్మన్న. వెంకన్న. దర్గయ్య పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించినజమాల్ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 24:** పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామానికి చెందిన చామంతుల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరమశించి వారికి ఆర్థిక సాయం అందించిన జమాల్ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ గోదారి యాకయ్య, ఉపాధ్యక్షుడు జిల్లా హరీష్, చామంతుల రమేష్, బండి దేవేందర్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

**తొలి అక్షరం/అశ్వారావుపేట, అక్టోబర్ 24:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలం స్థానిక యం.పి.డి.ఓ కార్యాలయంలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. అశ్వారావుపేట మండలంలో గల గ్రామ పంచాయతీ మరియు మత్స్య సహకార సంఘాల పరిధిలో ఉండే 49 చెరువులకు గాను మొత్తం 3,00,000 బొచ్చె రోహు బంగారు తీగ రకాల చేప పిల్లలు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి యం.డి ఇంతియాజ్ అహ్మద్ ఖాన్, జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు శ్రీ జోగా బుచ్చయ్య , మత్స్యశాఖ మండల ఇంచార్జ్ మిడియం మంగరాజు, సిబ్బంది కోటేశ్వరరావు, భార్గవ్, సూర్య ప్రకాష్, యం.పి.డి.ఓ, తహశీల్దార్, మత్స సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ పట్టింది

**● రోడ్ల నిర్మాణంలో చిన్న కొర్పోల్ రోడ్డు విషయంపై ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు**



**తొలి అక్షరం/ నెక్కొండ, అక్టోబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పుల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి నెక్కొండ నుండి సూరిపల్లి,చిన్న కొర్పోల్ మధ్యలో ఉన్న గ్రామీణ ప్రాంతా రోడ్డు సౌకర్యాన్ని చాలా అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితుల్లో గ్రామ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో గ్రామీణ ప్రాంత పరిస్థితిని గురించి వివరించడం జరిగింది. దానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సానుకూలంగా స్పందించి చిన్న గోర్పోల్ గ్రామ రోడ్డు దుస్థితిని త్వరితగతిన మార్పు తీసుకొచ్చే దిశలో కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్న కొర్పుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి, పులి రాజు,ఆత్మకూరు ఎర్ర సారంగపాణి, బత్తిని ఎల్లయ్య, చెరువు ముందు తండా మాజీ ఉపసర్పంచ్ హరిలాల్,కాసాని అశోక్, ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్, తొగరు కుమారస్వామి, చెరువు ముందు తండా వెంకన్న, కొయ్యడ ఐలయ్య గౌడ్ మాజీ కారోబార్, కొయ్యడ రాజు, అన్న బోయిన రాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు, ఈ క్రమంలో కాంగ్రెస్?ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామ గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ పట్టింది రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులను మంజూరు చేసింది. 92 నియోజకవర్గాల్లో 641 పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఇవాళ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గ్రామాల్లో1,323 కి.మీ మేర కొత్త రహదారుల నిర్మాణ పనుల కోసం రూ.1,377.66 కోట్లను రిలీజ్?చేసింది. మరోవైపు రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించడంపై సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కకు థ్యాంక్స్?చెప్పారు. అవసరాన్ని, అవకాశాన్ని బట్టి మరిన్ని నిధులు విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. సీఆర్ఆర్ రోడ్ల కోసం మరో రెండు, మూడు రోజుల్లోనే రూ. 400 కోట్ల మేర నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

# ఐదేళ్లలో అన్ని రంగాల్లో నాగరాన్ని అభివృద్ధి చేస్తా...

**● కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పశ్చిమ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి ● హనుమకొండ 49వ,59వ డివిజన్‌లలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన ● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి, అక్టోబర్24:** అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఐదేళ్లలో నాగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు గురువారం నియోజకవర్గ పరిధిలోని 49వ డివిజన్ సాయి కాలనిలో రూ.6 లక్షలతో 59వ డివిజన్ ఇందిరా నగర్, స్నేహ నగర్ లలో రూ. 66లక్షలతో అంతర్గత రోడ్ల,సైడ్ డ్రైన్, మోరి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర అభివృద్ధి పై ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ప్రత్యేకంగా ద్రుష్టి ఉందని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నిధులు కావాలని అడిగిన వెంటనే 50కోట్ల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే అన్నారు.వర్షా ప్రభావిత ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత పరమైన పనులను చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన రోడ్ల కోసం నిధులు మంజూరు చేయడానికి నా వంతు కృషి చేస్తున్నానని కాజిపేట బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 11కోట్లను విడుదల చేసిందని గుర్తు చేశారు. నగర అభివృద్ధి పై పక్క ప్రణాళికా తో ముందుకు వేళ్తున్నామని ఇప్పటికే ప్రభుత్వం మహా నగర నల్లలు,సైడ్ డ్రైన్ లు, వరద ముంపు ప్రాంతాల నివారణ కోసం డీపీఆర్ (డైరెక్ట్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ) టెండర్ పక్రియ జరిగిందని. మొత్తం నగర డీపీఆర్ అంచన వేయడనికి సదరు కంపెనీకి కనీసం 3నెలల వ్యయం అవసరం ఉందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ లో 2కోట్ల నిధులు ఉంటే 50కోట్లకు కొబ్బరికాయలు కొట్టారని ఏద్దేవా చేసిన ఎమ్మెల్యే నాయిని.ఈ నెల చివరి వరకు కాజిపేట బ్రిడ్జి నిర్మాణ పనులు పునర్ ప్రారంభం కానున్నాయని తెలిపారు. నిర్థిష్టంగా పశ్చిమ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగితుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏనుగుల మనసా రామ్ ప్రసాద్,వసంత,డివిజన్ అధ్యక్షులు రవి కిరణ్,నాయకులు కేతిడి దీపక్ రెడ్డి,తెళ్ళ సుగుణ,రాజమల్ల రెడ్డి,రఘుపల్ రెడ్డి,దొంగరి శ్రీనివాస్,తిరుపతి రెడ్డి,కరణ్,సతీష్,కాలనీ పెద్దలు శశికాంత్ రెడ్డి,రాజా సుధాకర్ రెడ్డి,అశోక్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,జగ్గారెడ్డి,కిషన్ రావు,కరుణాకర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 25న మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలి




**తొలి అక్షరం/కురవి, అక్టోబర్ 24:** ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం ఈనెల 25 భద్రాచలంలో ప్రారంభం కానున్న మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న పిలుపునిచ్చారు.ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు మాలల మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో వీరన్న మాట్లాడుతూ..,ఈనెల 25 నుంచి డిసెంబర్ 1వరకు భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు జరుగు పాదయాత్రను మాలలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, అలాగే పాదయాత్రలో భాగంగా వచ్చే నెల 2న ఎడ్జెర్ల కురవి, మహబూబాద్ లో జరుగు పాదయాత్రకు మండల మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వీరన్న కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల మాజీ కార్యదర్శి డబ్బేటి శంకర్,మండల సహాయ కార్యదర్శి కామెండ్ల ఆనందం,జిల్లా కార్యవర్గ సభ్యులు కలుగుర నాగరాజు,కొరవి గ్రామ కార్యదర్శి బూరుగుల కృష్ణ,గ్రామ అధ్యక్షులు బూరుగుల ఉపేందర్, మాల మహానాడు నాయకులు దెబ్బేటి నారాయణ,బేతమల్ల నారాయణ, బూరుగుల వీరభద్రం,గండమాల రాజు,గండమాల రోశయ్య,కామిండ్ల వీరన్న,గాజుల వీరన్న, కమటం నాగేశ్వరరావు,మాజీ మండల అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్,,బేతమల్ల సహాదేవ్,గండమాల వీరన్న,గాజుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల్ని పరిష్కరించడం కోసం న్యాయవాదులు సహకరించాలి

**- సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు**

**తొలి అక్షరం/కోరుట్ల, అక్టోబర్ 24:** బార్ అండ్ బెంచ్ స్నేహపూర్వక సంబంధాల్ని కొనసాగిస్తానని, న్యాయవాదులకు పూర్తి సహకారం ఉంటుందని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం ఆయన మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి గా బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భం గా బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, మెట్ పల్లి కోర్టుకు మొదటి అధికారిగా రావడం తనకి చాలా సంతోషంగా ఉందని, కోర్టులో అన్ని రకాల సౌకర్యల కల్పనకి సహకరి స్తానని అన్నారు. మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో విరివిగా న్యాయవిజ్ఞాన సదస్సుల్ని నిర్వహి ద్దామని అన్నారు. పెండింగ్ కేసుల్ని పరిష్కరించడం కోసం న్యాయవా దులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి తునికి వేణు గోపాల్, అసిస్టెంట్ గవర్న మెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీని వాస్, కుమారం శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, సోమ భూమేశ్వర్, ఓజ్జల శ్రీనివాస్ జిల్లా వెంకటేశ్వర్లు కొండ ప్రవీణ్ రాంభూపాల్, లక్ష్మారె డ్డి శంకర్ రెడ్డి స్రవంతి మన్నె గంగా ధర్ హరి భూషణ్ ఆనంద్ తదిత రులు పాల్గొన్నారు.

# భూ సేకరణ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు**

**- రామగిరి తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**తొలి అక్షరం/రామగిరి, అక్టోబర్ -24:** మండలంలోని బుధవారం పేట, రాజాపూర్ గ్రామాలలో సింగరేణి కోసం చేపట్టిన భూసేకరణ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ రామగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు మండలం బుధవారం పేట రాజాపూర్ గ్రామాలలో భూ సేకరణ సంబంధించి ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తయిందని, అవార్డుల పై రైతులు అందించే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలం లో మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో తహసిల్దార్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీముల్లా విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే నాయిని

**● మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్24:** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హెచ్ఐవి/ఏఐడిఎస్ క్విజ్ కాంపిటీషన్లో హన్మకొండ జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాజీపేట్ జాగీరుకీ చెందిన9వ. తరగతి విద్యార్థి ఎండీ.కరీముల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి నవంబర్ నెలలో జరగబోయే రీజినల్ స్థాయి క్విజ్ కాంపిటీషన్కు ఎంపికవ్వడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో ప్రథమ స్థానం లో నిలిచి టిజిఎస్ఏసిఎస్ ఆధ్వర్యంలో 13 జిల్లాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు నిర్వహించిన రాష్ట్రస్థాయి కాంపిటీషన్కు ఉమ్మడి వరంగల్ జిల్లా తరుపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమస్థానంలో నిలిచి రీజినల్ స్థాయికి ఎంపికైనందులకు గాను గౌరవ శాసన సభ్యులు విద్యార్థిని అభినందించారు.అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచినందుకు పాఠశాల పురప్రముఖులు రాజ మోహన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంఎం స్వామి, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థి కలిముల్లాను అభినందించి రిజినల్ స్థాయిలో కూడా గెలుపొందాలని ఆకాంక్షించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులను శాసన సభ్యులు అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సయ్యద్ విజయ రాజాలి,మాజీ కార్పొరేటర్ అబూబాకర్,రాజమోహన్, ప్రధాన ఉపాధ్యాయులు స్వామి, ఉపాధ్యాయులు ఉన్నారు.



# పోటీ ప్రపంచంలో ఉద్యోగం కావాలంటే నైపుణ్యత అవసరం: సెంధిల్ కుమార్






**తొలి అక్షరం/ఖమ్మం,24:** ఖమ్మం నగరంలో సమర్థనం ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సమర్ధనం దివ్యంగుల సంస్థ రిపోర్టింగ్ మేనేజర్ సెంథిల్ కుమార్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు . నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యత లేనిదే ఉద్యోగం రాదని . డిగ్రీ ఉన్నప్పటికీ కంప్యూటర్ , కమ్యూనికేషన్ స్కిల్స్ లేనట్లయితే ఉద్యోగంలో రానించలేరని కావున విద్యార్థులందరూ ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు . ఈ సందర్భంగా శిక్షణ కేంద్రం నిర్వాహకులను అభినందించారు . అనంతరం విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు , స్టడీ మెటీరియల్ లను అందించారు . ఈ కార్యక్రమంలో సమర్దానం దివ్యాంగుల సంస్థ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నల్లపు శ్రావణ్ కుమార్ , శ్రీహరి , ఉమా శంకర్ , ఖమ్మం శిక్షణ కేంద్రం మేనేజర్ అఖిల తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమ్యూనిటీ హాల్‌కు స్థలాన్ని కేటాయించాలని వినతి..



**తొలి అక్షరం/మంథని, అక్టోబర్ 25:** మంథని మున్సిపాలిటి పరిధిలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్‌జీ గురువారం నాడు కోరారు.ఈ మేరకు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా,మున్సిపల్ కమీషనర్ మనోహర్‌కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రస్తుతం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గతంలోనే రూ. 5లక్షల నిధులు మంజూరు చేశారన్నారు.మంథనిలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గోదావరినదికి వెళ్లే సబ్ స్టేషన్ వద్ద ఉన్న భూమిలో కొంత భూమిని కమ్యూనిటీ హాల్‌కు కేటాయించేలా కృషి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పర్షవేన మోహన్, మంథని వేణు, కౌన్సిలర్ వికె రవి తదితరులు ఉన్నారు.

# జీవన్ రెడ్డి వ్యాఖ్యలను స్వాగతించిన వేముల

**- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటేయాలని డిమాండ్**

**తొలి అక్షరం/నిజామాబాద్, అక్టోబర్ 24:** కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి ఎన్నికలకు వెళ్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే వేముల స్పందించారు. మీ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన సభాపతి ప్రసాద్, ఎమ్మెల్సీ గుత్తా సుఖేందర్ రెడ్డి త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్దాం. ప్రజలే న్యాయ నిర్ణేతలు. మీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలు మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. సొంత పార్టీ నేతలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో తగు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.

